నిరుపేదల ఆశాకిరణం వైఎస్సార్

● కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్
● మహానేత వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన నాయకులు



పరకాల : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పరకాల : నిరుపేదల ఆశాజ్యోతి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ కొనియాడారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పట్టణంలో సోమవారం వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ అభిమాని బొచ్చు భాస్కర్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. వైఎస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. మాజీ ఎంపీపీ రాంమూర్తి, కౌన్సిలర్ సంపత్‌కుమార్, మాజీ సర్పంచ్ రూపచందర్, నాయకులు సాంబయ్య, శ్రీను, గోనాథ్, శ్రీశైలం, జాఫర్ రిజ్వీ, రాఘవరెడ్డి, చంద్రమౌళి, అలీ, రవికుమార్, వసంత, కోమల, విజయ, రజని పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కేంద్రంతో పాటు భీమదేవరపల్లి మండలం ముల్కనూరు, ఎల్కతుర్తి మండల కేంద్రంలో మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని సోమవారం కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు వైఎస్సార్ అని కొనియాడారు. మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, చిట్టపల్లి అయిలయ్య, సుకినె సంతాజీ, గోలి రాజేశ్వరావు, అశోక్‌ముఖర్జీ, తిరుపతి, రాజు, రవీందర్, చంద్రశేఖర్‌గుప్తా, మహేందర్, సుమన్‌గౌడ్, శ్రీకాంత్, వెంకటేష్, నవీన్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల కేంద్రంలో వైఎస్సార్ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు సోమవారం నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు, మాజీ సర్పంచ్ రాజు, సందీప్, ఖాజా, రవి, రాజేందర్, రమేశ్ పాల్గొన్నారు.

ధర్మసాగర్ : దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు టీకుమట్ల విష్ణు ఆధ్వర్యంలో సోమవారం నివాళులర్పించారు. అలాగే ధర్మపురంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొట్టం రవయ్య, నంగునూరి రాజు, గొట్టం శ్రీను, బైరపాక దివాకర్, భరిగెల దయాకర్, ఎండీ జహంగీర్ పాషా, బండి కుమారస్వామి, భరిగెల ప్రసాద్, రాజు, బైరపాక ఆదాం పాల్గొన్నారు.

శాయంపేట : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిందం రవి అన్నారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని సోమవారం నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రవిపాల్, మార్కండేయ, కట్టయ్య, రాజేందర్, పాల్గొన్నారు.



ధర్మసాగర్ : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



ఆత్మకూరులో..



ఎల్కతుర్తిలో..



శాయంపేటలో..

క్లుప్తంగా

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



శాయంపేట : మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004–05లో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. పాఠశాలలో చదువుకున్న రోజుల్లో చిన్ననాటి జ్ఞాపకాలను, మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులు సాంబరెడ్డి, కుమారస్వామి, వేణుగోపాల్, రాజయ్య, సంధ్యారాణి, సురేఖ, శారదను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల రుణం తీర్చుకోలేనిదని అన్నారు. వారు నేర్పిన విద్యతోనే వివిధ హోదాల్లో ఉన్నట్లు తెలిపారు. అనంతరం పాటలు పాడి సరదగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొమ్మకంటి రాజేందర్, రతన్‌కుమార్, కుసుమ నాగరాజు, రమేశ్, గణేశ్, శ్రీకాంత్, సుమన్, రాజు పాల్గొన్నారు.

అలుగుపోస్తున్న చెరువులు



దామెర : మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలు చెరువులు అలుగుపోస్తున్నాయి. ఊరుగొండ పెద్ద చెరువు, కొగిల్వాయి శనిగ చెరువు, పసరగొండ చెరువు, పులుకుర్తి రంగనాయకుల చెరువులతో పాటు మండలంలోని వివిధ చెరువులు అలుగు పోస్తున్నాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 3న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. హనుమకొండ చౌరస్తా, కాకాజీ కాలనీ, హనుమకొండ జిల్లా బస్‌స్టేషన్ రోడ్డు, అలంకార్ కూడలి, గాంధీనగర్, టైలర్ స్ట్రీట్‌లో ఉదయం 8గంటల నుంచి 10 గంటలు, విద్యారణ్యపురి, కనకయ్య హోటల్, సాయి గణేష్‌కాలనీ, కేయూ పోలీస్ స్టేషన్, సీఆర్పీఎఫ్ క్యాంప్, హెచ్‌పీ గ్యాస్ గోడౌన్, పలివేల్పుల ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రుణమాఫీ చేయాలి

హసన్‌పర్తి: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుమ్మడి రాములు డిమాండ్ చేశారు. ఈమేరకు ఇన్‌చార్జ్ తహసీల్దార్ రహీంకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా 40శాతం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని పేర్కొన్నారు. సీపీఎం మండల కమిటీ సభ్యుడు అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు కుమారస్వామి, శ్రీనివాస్, రాధ, సమ్మక్క, పద్మ, అనిఫా, శ్రీనవాణి, వనజ పాల్గొన్నారు.

వ్యాధుల నివారణపై దృష్టి సారించండి

వరంగల్ అర్బన్: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 24 డివిజన్లలోని స్లమ్ ఏరియాల్లోని ప్రజలు సీజనల్ వ్యాధులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని బీజేపీ ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా నాయకులు తెలిపారు. ఈమేరకు వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని బల్దియా ప్రధాన కార్యాలయంలో బల్దియా అడిషనల్ కమిషనర్ రాజేందర్ రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పోలెపాక మార్టిన్ లూథర్, మాదాసు రాజు, అనిత, ప్రదీప్, విజయ్, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూకు ఆహ్వానం

కాజీపేట: యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవికి ఢిల్లీలో రెండు రోజులపాటు జరగనున్న ఇంటర్వ్యూలకు హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణానికి చెందిన తక్కలపల్లి సాగరికకు ఏఐసీసీ నుంచి ఆహ్వానం అందింది. జాతీయ అధ్యక్ష పదవి కోసం నిర్వహించనున్న ఇంటర్వ్యూలకు దక్షిణ భారతదేశం నుంచి, తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక సాగరికకే ఆహ్వానం అందడం గమనార్హం.

టీవీవీ జిల్లా కార్యవర్గం ఎన్నిక

హసన్‌పర్తి: తెలంగాణ విద్యావంతుల వేదిక హనుమకొండ జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా హసన్‌పర్తికి చెందిన అనుమాండ్ల విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా దేవసాని నాగరాజు, ఉపాధ్యక్షులుగా దారం జనార్దన్, అనురాధ, కార్యదర్శులుగా ఆనంద్, ప్రభావతి, చిర్ర శ్రవణ్, కోశాధికారిగా సునీల్ ఎన్నికైనట్లు టీవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ పి.జగదీశ్వర్ ప్రకటించారు.

యువకుడిపై 'పోక్సో' కేసు నమోదు

ఆత్మకూరు : బాలికను వేధిస్తున్న ఓ యువకుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలానికి చెందిన ఓ బాలిక (17) తన తల్లి ఫోన్‌నుంచి కొనగాటి విక్రమ్‌కు మెస్సేజ్‌లు పంపినట్లు, కాల్ చేసినట్లు సృష్టించి గ్రామంలో బాలిక గురించి తప్పుడు సమాచారం ప్రచారం చేస్తూ వేధిస్తున్నాడు. దీంతో రెండు నెలల క్రితం బాధితురాలి కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా 20రోజుల క్రితం లోక్‌అదాలత్‌లో కేసు కొట్టి వేశారు. తిరిగి మళ్లీ బాలికను అదే రీతిలో వేధిస్తుండగా సోమవారం ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో బాలిక ఫిర్యాదు చేసింది. దీంతో విక్రమ్‌పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేశ్వర్ సోమవారం తెలిపారు.

గుంతలు పూడ్చివేత



వేలేరు : మండలంలోని పీచర గ్రామానికి వెళ్లే రోడ్లపై ఏర్పడిన గుంతలను వెంకట శ్రీ స్టోన్ క్రషర్ యాజమాన్యం సోమవారం పూడ్చివేసింది. స్టోన్ క్రషర్ ప్రతినిధి రవికిరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని రోడ్లపై ప్రమాదకరంగా గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని. వాటిని పూడ్చినట్లు తెలిపారు.

ముంపు ప్రాంతాలపై దృష్టి వహించాలి

● పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



నార్లపూర్ వాగు వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నడికూడ : భారీ వర్షాల కారణంగా ముంపునకు గురయ్యే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి వహించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధికారులకు సూచించారు. మండలంలోని నార్లపూర్ గ్రామాన్ని సోమవారం ఆయన సందర్శించి వాగు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని సూచించారు. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ శ్రీనివాస్, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

కమలాపూర్‌లో..

కమలాపూర్ : మండలంలోని హనుమకొండ–పరకాల మార్గంలో గల గూనిపర్తి, నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామాల మధ్యలో కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డు, కల్వర్టును ఎంపీడీఓ గుండె బాబు సోమవారం పరిశీలించారు. హనుమకొండ నుంచి పరకాలకు అంబాల మీదుగా వెళ్లే వాహనాలను గూనిపర్తి, మాదన్నపేట, శనిగరం గ్రామాల మీదుగా పరకాలకు, పరకాల నుంచి హనుమకొండకు వెళ్లే వాహనాలు శనిగరం, మాదన్నపేట, గూనిపర్తి, అంబాల మీదుగా హనుమకొండకు వెళ్లేలా దారి మళ్లించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో నివసించే వారికి ప్రభుత్వ పాఠశాలలు, రైతు వేదికల్లో ఆశ్రయం కల్పించాలని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఏపీఓ రమేశ్, ఈసీ కార్తీక్, పంచాయతీ కార్యదర్శులు యాకలక్ష్మి, చైతన్య పాల్గొన్నారు.

'సీజనల్' బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి



నడికూడ : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి సిరికొండ అనూహ్య సూచించారు. మండలంలోని వరికోల్, చౌటుపర్తి, నార్లపూర్ గ్రామాల్లో మూడు రోజుల నుంచి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొన్ని రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులతో పాటు, మలేరియా, డెంగీ, టైఫాయిడ్ తదితర వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే శుభ్రమైన నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం రేణుక, హెల్త్ అసిస్టెంట్ విద్యాసాగర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

'కుడా'లో విలీనం చేయొద్దు

ఆత్మకూరు : తమ గ్రామాన్ని కుడాలో విలీనం చేయొద్దని మండలంలోని కామారం గ్రామస్తులు మూకుమ్మడిగా తీర్మానం చేసి ప్రత్యేకాధికారి భాస్కరాచారికి సోమవారం అందించారు. కుడాలో విలీనం చేయడం వలన ఆర్థికభారం తమపై పడుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

పరామర్శ



వేలేరు : మండల కేంద్రంలోని పోచమ్మ కాలనీకి చెందిన సార కవిత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న కుడా మాజీ డైరక్టర్ బిల్లా యాదగిరి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు. కాంగ్రెస్ నాయకులు చంద్రమౌళి, మల్లయ్య, రాజయ్య పాల్గొన్నారు.

అకౌంటెంట్ మృతి



పరకాల : పట్టణానికి చెందిన ప్రముఖ ఆడిటర్ నిప్పాని సత్యనారాయణ కార్యాలయంలో అకౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ముక్క వెంకట్రాజం (58) అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతి పట్ల పట్టణంలోని వ్యాపారస్తులు, ప్రముఖులు విచారణ వ్యక్తం చేశారు. వెంకట్రాజం మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆలయ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఆడిటర్ సత్యనారాయణతో పాటు వ్యాపారస్తులు, ప్రముఖులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి



నార్లపూర్ పెద్దచెరువును పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ

నడికూడ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ నాగరాజు అన్నారు. మండలంలోని నార్లపూర్ గ్రామంలో సోమవారం ఎంపీడీఓ శ్రీనివాస్‌తో కలిసి గ్రామ పెద్ద చెరువు మత్తడిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామస్తులు అవసరం ఉంటేనే బయటికి రావాలని అన్నారు. భారీ వర్షాల కారణంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చేతన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శితో పాటు సిబ్బంది ఉన్నారు.

చెత్త పేరుకుపోయి కాల్వకు గండి



కాల్వకు గండి పడగా ఇసుక బస్తాలు అడ్డుగా పెట్టిన రైతులు



నీరు ముందుకు కదలకుండా దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలు

ఐనవోలు : మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామం గుండా వెళ్లే కాల్వలో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు కాల్వకు మూడు చోట్ల గండి పడింది. ఆ నీరు పంట పొలాల మీదుగా వెళ్లడంతో సుమారు 20 ఎకరాల మేర వరిపంట నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోయారు. వర్షం ఎక్కువైతే తమ పొలాలకు మరింత నష్టం జరిగే ప్రమాదం ఉండటంతో రైతులు అప్రమత్తమై ఇసుక బస్తాలు అడ్డువేసి గండి పూడ్చుకున్నారు. ఈ కాల్వ కూనూరు గ్రామ శివారు నుంచి వయా గర్మిళ్లపల్లి మీదుగా నందనం, దుబ్బతాళ్ల వరకు ఉందని గ్రామస్తులు తెలిపారు. వర్షాల కారణంగా వరద ఉధృతి తీవ్రంగా ఉందని, కాల్వలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడంతో ఈ నష్టం జరుగుతున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కాల్వలో పిచ్చిమొక్కలు తొలగించాలని ఈ సందర్భంగా పలువురు రైతులు కోరుతున్నారు.

స్వాహా చేసిన సొమ్మును రికవరీ చేస్తాం

● సింగిల్‌విండో చైర్మన్ రవీందర్‌గౌడ్



మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

ఎల్కతుర్తి : మండల కేంద్రంలోని విశాల సహకార సంఘంలో డిపాజిట్ చేసిన సొమ్మును స్వాహా చేసిన వారి నుంచి మిత్తితో సహా రికవరీ చేస్తామని సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సహకార సంఘంలో అవినీతి జరిగిందని, ఆ డబ్బుల రికవరీపై హైకోర్టు సానుకూలంగా తీర్పు ఇవ్వడంతో పాటు ప్రత్యర్థి దాఖలాలు చేసిన పిటీషన్‌ను కొట్టి వేసిందని తెలిపారు. 2013–2018 సంవత్సరంలో అప్పటి చైర్మన్ గోలి రాజేశ్వర్‌రావు, సీఈఓ కొమ్మిడి వినయ్, ఎరువుల గోదాం కీపర్ నవీన్ కలిసి సంఘం నుంచి రూ.1కోటి 95లక్షల 11వేలు స్వాహా చేసినట్లు ఆడిట్ అధికారులు నిర్ధారించిన విషయాన్ని గుర్తు చేశారు. సంఘంలోని అవినీతికి గురైన సొమ్మును మిత్తితో సహా రికవరీ చేస్తామని అన్నారు.

పాలకేంద్రం ఎదుట పాడిరైతుల ఆందోళన



పాలకేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న పాడిరైతులు

వేలేరు : మండలంలోని పీచర గ్రామంలో గల ముల్కనూరు పాలకేంద్రం–2 ఎదుట సోమవారం పాడి రైతులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పాలకు సరైన ఫ్యాట్, ఎస్ఎన్ఎఫ్ రావడం లేదని ఆరోపించారు. లీటర్ పాలకు కనీస ధర కూడా గిట్టుబాటు అవడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. పాలకు సరైన గిట్టుబాటు రావడం లేదని అడిగిన రైతుల నుంచి పాలు సేకరించనీయకుండా పాలకేంద్ర నిర్వాహకులు నియంతృత్వంగా, ఇష్టారీతిగావ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఏవరైనా ప్రశ్నిస్తే 'మీరేంది మమ్మల్ని అడిగేది, మీరెందుకు పాలను తీసుకువస్తున్నారు, మీ భార్యను పాలు తీసుకురమ్మని చెప్పండి' అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని సదరు రైతులు ఆరోపించారు. పాడిరైతులతో ఖాళీ బాండ్ పేపర్లపై సంతకాలు తీసుకొని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అయితే పాలకేంద్రం నిర్వాహకులు మాట్లాడుతూ.. కొంతమంది స్వార్థపరులు స్వప్రయోజనాల కోసం పాలకేంద్రంపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన పాడిరైతుల సభ్యత్వాలు తొలగించామని పేర్కొన్నారు. అసత్య ఆరోపణలు మానుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

● పరకాల అమరవీరుల సంస్మరణ దినోత్సవం



అమరవీరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

పరకాల : భూమి కోసం, భుక్తి కోసం, బానిస బతుకుల విముక్తి కోసం సాగిన పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం, వయో వృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు కొనియాడారు. నిజాం పాలన నుంచి, విముక్తి కోసం పరకాల తాలుకాలోని పలు గ్రామాలకు చెందిన 4వేల మంది దేశ భక్తులు, 1947 సెప్టెంబర్ 2న త్రివర్ణపతాక ఆవిష్కరణ ఊరేగింపుపై నిజాం పోలీసులు తుపాకీ తూటాలకు 20 మంది అమరులైన ఘటనను స్మరించుకుంటూ స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం, వయో వృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు అమరవీరుల స్మారక భవనంలో స్మారక శిలాఫలకానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. నాయకుడు నర్సింహరాములు, వయో వృద్ధుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సమ్మయ్య, సుధాకర్, రామదాసు, సారంగపాణి, సారయ్య, రాఘవరెడ్డి, కైలాసం, సంపత్, శివ, అలీ మున్సిసా, సాంబక్క, లక్ష్మి పాల్గొన్నారు.

శివాజీ యువసేన ఆధ్వర్యంలో..

పరకాల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శివాజీ యువసేన ఆధ్వర్యంలో పట్టణంలోని అమరధామంలో గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. శివాజీ యువసేన గౌరవ అధ్యక్షుడు ఆర్పీ జయంత్‌లాల్, శివాజీ యువసేన కమిటీ సభ్యులు హేమంత్, ఉమామహేశ్వర్, ఖాసీం, అశిత్, శ్రీనివాస్, అకిల్, నిఖిల్, వంశీ, పవన్, సమీర్, ఆదర్శ్, సాయిచరణ్, అక్రమ్, బన్నీ పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

కాశిబుగ్గ: శ్రావణమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు తెచ్చిన 54 కిలోల చక్కెరతో సహస్ర లింగానికి అభిషేకం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

అటెన్షన్ ప్లీజ్



పిచ్చిమొక్కలు తొలగించరూ..

మండల కేంద్రం నుంచి లోక్యాతండాకు వెళ్లే దారికిరువైపుల చెట్లు, ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. రోడ్డును పూర్తిగా కమ్మేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ప్రమాదాలు జరిగేలా ఉన్నాయని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

\- వేలేరు

ప్రశ్నించాల్సిన అధికారి పేరు :
రవికుమార్, పంచాయతీ కార్యదర్శి
ఫోన్‌నంబర్ : 98494 35429

తిరుమలలో 'మార్నేని'

హన్మకొండ : తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని తెలంగాణ స్టేట్ కో ఆపరేటీవ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించారు.